జర్నలిస్ట్
# వార్త
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
RNI NO :Title-Code :-TELTEL02102

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
వార్త KKR NEWS
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, గురువారం 4-1 -2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 10 పేజీలు : 4 వెల : 5-00

## వికసిత్ భారత్ ద్వారా కేంద్ర పథకాలను వివరిస్తున్నాం

- కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకుంటున్నారు
- పదేళ్లలో ప్రజలకు ఏం చేసేమో మనమే చెప్పాలి
- బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి
- ఎన్నికలకు సమాయత్తయ్యేలా బీజేపీ సమావేశాలు

వివరాలు 3లో



# మహాలక్ష్మి కింద ఆర్టీసికి నెలనలాచెల్లింపులు

## పథకం బ్రహ్మాండంగా అమలవుతోంది

## మంత్రి పొన్నంకు భట్టి హామీ

హైదరాబాద్,జనవరి3 జర్నలిస్ట్ వార్త
కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ స్కీం కింద ఇప్పటివరకు రూ. 6.50 కోట్ల మంది మహిళలు ప్రయాణాలు సాగించడం గొప్ప విషయమని.. ఈ స్కీమ్ ను ఇలానే ప్రశాంత వాతావరణంలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. టీఎస్ఆర్టీసీకి ఆర్థిక శాఖ తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. నిర్వహణ వ్యయం మేరకు కావాల్సిన నిధులను సంస్థకు సమకూర్చాలని ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఆర్టీసీ సిబ్బందికి రావాల్సిన బకాయిలు, సంస్థ అప్పులు, పీఎఫ్, సీసీఎస్, ఇతర సెటిల్ మెంట్లకు సంబంధించిన నిధులపై సమీక్షించి.. త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని భట్టి చెప్పారు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపైన సంస్థ దృష్టి పెట్టి.. నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవాలని అధికారులకు సూచించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి రోజు సగటున 27 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని, దాదాపు రూ.10 కోట్ల విలువైన జీరో టికెట్లను మంజూరు చేస్తున్నామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించగా.. రోజు వారీ నిర్వహణకు అవసమైన నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ప్రజల సంస్థ అని.. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. సంస్థను బలోపేతం చేయడానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై సంస్థ ఆలోచిస్తోందని, టికెట్ ఆదాయంపైనే కాకుండా.. లాజిస్టిక్స్, కమర్షియల్, తదితర టికేటేతర ఆదాయంపైనా సంస్థ దృష్టి పెట్టిందని చెప్పారు. హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బుధవారం(జనవరి 03) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ)పై రవాణా , బీసీ సంక్షేమ శాఖల మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కలిసి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. టీఎస్ఆర్టీసీ ఆర్థిక పరమైన అంశాలు, మహాలక్ష్మి పథకం అమలు తీరు, ప్రభుత్వ ఆర్థిక సహాయం, తదితర విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి సంస్థ ఉన్నతాధికారులు వివరించారు.





## పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నాం

### సీఎం రేవంత్ రెడ్డితో అదానీ గ్రూప్ ప్రతినిధుల చర్చలు



హైదరాబాద్,జనవరి3 జర్నలిస్ట్ వార్త
తెలంగాణలో పెట్టుబడులకు తాము సిద్ధంగా ఉన్నట్లు అదానీ గ్రూప్ మరోమారు ముందుకు వచ్చింది. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోర్ట్స్ – సెజ్ సిఇఓ, గౌతమ్ అదాని పెద్ద కుమారుడు కరణ్ అదానీ, అదాని ఎరోస్పేస్ సిఇఓ ఆశీష్ రాజ్ వన్షిలతో చర్చలు జరిపారు. పారిశ్రామిక అభివృద్ధికి, ఉపాధి కల్పనకు కొత్త పరిశ్రమలకు తెలంగాణ ప్రభుత్వం తగినన్ని వసతులు, రాయితీలు కల్పిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అదానీ గ్రూప్ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఇప్పటికే తలపెట్టిన పాత ప్రాజెక్టులను కొనసాగిస్తా మని, కొత్త ప్రాజెక్టుల స్థాపనకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం కోరుతున్నామని అదానీ గ్రూప్ ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వం మారినప్పటికీ తెలంగాణలో పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పనకు తమ కంపెనీ ముందు నిలబడుతుందని అన్నారు. రాష్ట్రంలో ఏరోస్పేస్ పార్కుతో పాటు డేటా సెంటర్ ప్రాజెక్టు నెలకొల్పేందుకు అదానీ గ్రూప్ ప్రభుత్వం తో చర్చలు జరిపింది.

వీటికి సంబంధించిన పురోగతితో పాటు కొత్త ప్రాజెక్టుల స్థాపనపై సమావేశంలో చర్చించారు. మావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఐటి ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, సిఎం సిఎం సెక్రటరీ షానవాజ్ ఖాసిమ్, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## GSAT-20

## స్పేస్ఎక్స్' రాకెట్‌లో నింగిలోకి భారత ఉపగ్రహం..!



దిల్లీ: జర్నలిస్ట్ వార్త
అంతరిక్ష రంగంలో మరింత పురోగతి సాధించే దిశగా భారత్ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా కమ్యూనికేషన్ శాటిలైట్ 'జీశాట్-20 ప్రయోగానికి రంగం సిద్ధం చేస్తోంది.అయితే, ఈసారి 'స్పేస్ఎక్స్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపనుందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. 4,700 కిలోల బరువుగల ఈ ఉపగ్రహాన్ని.. రిమోట్ ప్రాంతాల్లో కమ్యూనికేషన్ సేవలు అందించేందుకు వీలుగా రూపొందించారు.'జీశాట్-20' ప్రయోగం నిమిత్తం భారత అంతరిక్ష పరిశోధన సంస్థతొలిసారి ఫాల్కన్-9 సేవలను వినియోగించుకోనుంది. అమెరికాలోని ఫ్లోరిడా నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లే అవకాశం ఉందని ఆ కథనాలు పేర్కొన్నాయి. సమయానికి మరే రాకెట్ అందుబాటులో లేనందున స్పేస్ఎక్స్ సేవలను వినియోగించుకోవాల్సి వస్తోందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఈ ఏడాది రెండో త్రైమాసికంలో నిర్వహించనున్న ఈ ప్రయోగం కోసం స్పేస్ఎక్స్‌తో ఇస్రో ఒప్పందం చేసుకుంది. భారీ ఉపగ్రహాల ప్రయోగాలపై ఇప్పటివరకు ఫ్రాన్స్ నేతృత్వంలోని ఏరియన్‌స్పేస్ కన్సార్టియంపై భారత్ ఆధారపడింది.

## రాష్ట్రానికి అమరరాజా..

### సిఎం రేవంత్ రెడ్డితో సంస్థ ఆశికారులు భేటీ



- లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంసిద్ధం
- దివిటిపల్లిలో గిగా ప్రాజెక్టు ఏర్పాటుకు అంగీకారం
- భారీ పెట్టుబడులు పెట్టనున్న అమర్ రాజా

హైదరాబాద్,జనవరి3 జర్నలిస్ట్ వార్త తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమర్ రాజా కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ సంప్రదింపులు జరిపారు. అమర రాజా ఎనర్జీ %ఁ% మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పు తోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో చర్చించారు

అమర రాజా ఎనర్జీ %ఁ% మొబిలిటీ భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్, మొబిలిటీ ఎంటర్‌ప్రైజ్‌లో ఒకటి. పారిశ్రామిక, ఆటోమోటివ్ రంగంలో ఉపయోగించే బ్యాటరీల తయారీదారులలో అతిపెద్ద కంపెనీ. పెరుగుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్‌కు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా ఒక గిగా కారిడార్‌ను ఏర్పాటు చేస్తోంది. దేశంలోనే పెద్దదైన అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (%ూజజ%), లిథియం-అయాన్ బ్యాటరీ తయరీ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పుతోంది.

## దాడులు ముమ్మరం చేసిన ఇజ్రాయిల్

### లెబనాన్ రాజధాని బీరూట్‌లో అల్-అరౌరీపై దాడి హమాస్ డిప్యూటీ చీఫ్ హతం


3లో

## పలు జిల్లాల్లో లోక్ సభ స్థానాలపై కామ్రేడ్ల గురి

- సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ నేతలు సంప్రదింపులు!!

-ఖమ్మం, వరంగల్, నల్గొండ స్థానాల్లో పోటీకి ప్లాన్


వివరాలు 2లో

# పలు జిల్లాల్లో లోక్ సభ స్థానాలపై కామ్రేడ్ల గురి



హైదరాబాద్,జనవరి3(ఆర్ఎన్ఎ): తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసి నయా సర్కార్ పాలన పట్టాలెక్కింది. దీంతో ప్రధాన పార్టీలన్నీ ఇక పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టాయి. మెయిన్ పార్టీలతో కలిసి వెళ్లేందుకు చిన్న పార్టీలు సైతం పావులు కదుపుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసిన వెళ్లిన కామ్రేడ్లు, లోక్ సభ బరిలోనూ అదే అవగాహనతో వెళ్లాలని ప్లాన్ చేస్తున్నాయి. ఒక్క ఎంపీ సీటు ఇవ్వండి.. మళ్లీ ఇరగదీద్దాం అంటూ సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ నేతలు సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఇంతకీ ఎర్రసైన్యం ఏ సీటు అడుగుతోంది.? కాంగ్రెస్ పార్టీతో కలిసి అసెంబ్లీ మాదిరి పార్లమెంట్ లోనూ ఓ పాదం మోపుతారా..? కలిసివచ్చిన కాలాన్ని అంది పుచ్చుకోవాలన్న చందంగా కామ్రేడ్లు కదం తొక్కుతున్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా ఒక స్థానంలో పోటీ చేసిన సీపీఐ భారీ విజయం సాధించింది. దీంతో అదే ఊపులో, అదే పొత్తుతో పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని సీపీఐ నేతలు భావిస్తున్నారు. అన్ని పార్టీలు లోక్ సభ ఎన్నికలపై సమాయత్తం అవుతున్న వేళ కామ్రేడ్లు కూడా పక్కా ప్లాన్ తో ముందుకు వెళుతున్నారు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ తెలంగాణలో అదే పంథా కొనసాగిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో కలిసి వెళ్లినట్లు పార్లమెంట్ ఎన్నికల్లోనూ తెలంగాణలో పొత్తుతో పోటీ చేస్తే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని భావిస్తున్నారట. ఇందులో భాగంగానే లోక్ సభ ఎలక్షన్స్‌లోనూ కాంగ్రెస్‌తో కలిసి వెళ్లాలని అనుకుంటున్నామని గతంలోనే సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ చెప్పారు. అదే అంశాన్ని సిపీఐ నేతలంతా కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సచివాలయంలో కలిసి చెప్పారట. శాసన సభలో సీపీఐ కాంగ్రెస్ పొత్తు సత్ఫలితాలు ఇచ్చినందున.. లోక్ సభ ఎన్నికల్లో అదే అవగాహనతో పోటీ చేసి పరస్పరం సహకరించుకుందామని సీపీఐ నేతల బృందం రేవంత్ రెడ్డిని కోరింది. కామ్రేడ్ల పట్టున్న ఖమ్మం, నల్గొండ స్థానాల్లో ఏదో ఒక్కటి ఇస్తే చాలని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి తమ పార్టీ అధిష్టానమే ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటుందని చెప్పినట్లు తెలుస్తోంది. ఇక సీపీఐ ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో తమ ప్రాబల్యాన్ని చాటింది. దీంతో ఆయా జిల్లాలోనే లోక్ సభ స్థానాల్లో తమకు అవకాశం ఇస్తే కాంగ్రెస్ అవగాహనతో గెలిచి తీరుతామని కామ్రేడ్లు చెబుతున్నారు. ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి గతంలో పోటీ చేసిన సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మరోసారి ఆ సీటును ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఖమ్మం లోక్ సభ స్థానం సీపీఐకి కేటాయించి గెలిచేందుకు సహకరించాలని కాంగ్రెస్ కు సీపీఐ నేతల బృందం విన్నవించింది. అది కుదరకపోతే నల్గొండ స్థానం అయిన ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. 2014లో ఖమ్మం నుంచి పోటి చేసి ఓడిపోయిన నారాయణ.. కాంగ్- కమ్యూనిస్టుల పొత్తుతో ఈసారి గట్టెక్కొచ్చని భావిస్తున్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్యే, రెండు ఎమ్మెల్సీ స్థానాల అవగాహన కాంగ్రెస్ %--% సీపీఐ మధ్య కుదిరింది. ఇప్పుడు రెండు ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించడంతో పాటు లోక్ సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేద్దామంటూ కాంగ్రెస్ ముందు కమ్యూనిస్టులు ప్రతిపాదన ఉంచారు. కాంగ్రెస్ అధిష్ఠానం మరి సీపీఐకి కఒక్క లోక్ సభ స్థానం రాష్ట్రంలో కేటాయిస్తోందో లేదో వేచి చూడాలి..!

# వికసిత్ భారత్ ద్వారా కేంద్ర పథకాలను వివరిస్తున్నాం

అమరావతి,జనవరి3
:రాబోయే ఎన్నికలకు ఈ సమావేశం చివరిది.. ఎన్నికలకు సమాయత్తయ్యేలా సమావేశాలు ఉంటాయని తెలిపారు బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి.. విజయవాడలో బీజేపీ రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, ఇన్చార్జీల సమావేశం ప్రారంభం అయ్యింది.. ఈ కీలక సమావేశాల్లో మాట్లాడిన ఆమె.. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ జెండా రెపరెపలాడుతుంది.. కొన్ని చోట్ల అధికారం పంచుకుంటుంది అన్నారు. ఇక, ఏపీ చేసిన మేలు ప్రజలకు వివరించే బాధ్యత పదాధికారులదే అన్నారు. వికసిత్ భారత్ ద్వారా కేంద్ర పథకాలను వివరిస్తున్నాం అన్నారు. కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా ఇవి కేంద్ర పథకాలను ప్రజలు తెలుసుకుంటున్నారు. పదేళ్లలో ప్రజలకు ఏం చేసేమో మనమే చెప్పాలి. రాష్ట్ర పరిస్థితులను మనం బేరీజు చేసుకోవాలి అన్నారు. ఇక, టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ.3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆ అప్పులను రూ. 12 లక్షల కోట్లకు పైగా తీసుకెళ్లి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చేసిందని మండిపడ్డారు పురంధేశ్వరి.. రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయింది. జగన్ ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం వెనుక ఒక స్కాం ఉందని ఆరోపించారు. డబ్బులు వేస్తూనే ప్రతి పథకంలో తమ వాటా ఉండే విధంగా అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు.. రైతాంగం నైరాశ్యంలో కూరుకుపోయింది. మొన్న తుఫాను దాటికి రైతాంగం అనేక ఇబ్బందులు పడ్డారు. రైతు పార్టీ అని చెప్పుకునే వైసీపీ రైతాంగానికి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు, విశాఖలో మహిళపై పాశవికంగా అత్యాచారం చేయడం దుర్మార్గం అన్నారు పురంధేశ్వరి.. దిశ యాప్ ఉందని సీఎం గొప్పగా చెబుతున్నారు.. మహిళలు ఫోన్ ఊపుతూనే ఉన్నారే తప్ప మహిళలకు రక్షణ కొరవడిందని దుయ్యబట్టారు. ఇక, రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు రాలేదు. ఐదు లక్షల ఉద్యోగాలిస్తానని జగన్ హామీ ఇచ్చారు.. ఏమైంది ఆ మాట..? అని నిలదీశారు. ఎస్సీ నియోజకవర్గాల్లోనూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటి వాళు పెత్తనం చెలాయిస్తున్నారు. రిజర్వేషన్ ఉంది కాబట్టి ఎమ్మెల్యేగా అవకాశ మిచ్చారని వైసీపీ నేతలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారని గుర్తుచేశారు దగ్గుబాటి పురంధేశ్వరి.

## ఏపీ పశుసంవర్ధక సహాయకుల పోస్టుల రాత పరీక్ష ఆన్సర్ 'కీ' విడుదల

అమరావతి,జనవరి3 ఆంధ్రప్రదేశ్‌లో పశుసంవర్ధక సహాయకుల పోస్టుల నియామక పరీక్ష ప్రాథమిక కీ విడుదలైంది. కీపై అభ్యంతరాలను జనవరి 3వ తేదీలోగా తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ తెల్పింది. త్వరలో ఫలితాలు వెల్లడిస్తామని, ఫలితాలతో పాటు తుది కీ కూడా వెల్లడి చేస్తామని పేర్కొంది. పశుసంవర్ధక సహాయకుల పోస్టులకు డిసెంబర్ 31న పరీక్ష జరిగిన విషయం తెలిసిందే. పశుసంవర్ధక సబార్డినేట్ సర్వీసులో రెగ్యులర్ ప్రాతిపదికన మొత్తం 1,896 యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ (ఏహెచ్ఏ) పోస్టులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. రాత పరీక్షలో ప్రతిభకనబరచిన అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. రాత పరీక్ష, రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. గోపాలమిత్ర/ గోపాలమిత్ర సూపర్‌వైజర్‌గా పనిచేసిన అభ్యర్థులకు వెయిటేజీ ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.22,460 నుంచి రూ.72,810 వరకు జీతంగా చెల్లిస్తారు.

## హైదరాబాద్ చర్లపల్లిలో భారీ పేలుడు

హైదరాబాద్, జనవరి 3 ఈ ఉదయం హైదరాబాద్ లోని చర్లపల్లిలో భారీ పేలుడు సం భవించింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో భారీ శబ్దంతో చోటుచేసుకున్న పేలుడు ధాటికి మ్యాన్ హోల్ మూత ఎగిరిపడింది. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికుల ద్వారా సమా చారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పరి శ్రమల వ్యర్థాలను డ్రైనేజీలోకి వదలడంతో ఈ పేలుడు సంభవించినట్లు పోలీసులు అనుమానిస్తు న్నారు. చర్లపల్లిలోని వెంకట్‌రెడ్డి నగర్‌లో గల మధుసూదన్‌రెడ్డి నగర్‌లో ఈ అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## రెజ్లింగ్ సంక్షోభం కొత్త మలుపు

జంతర్ మంతర్ వద్ద వందలాది రెజ్లర్ల నిరసన
బజరంగ్, సాక్షి మాలిక్, వినేష్‌లకు వ్యతిరేకంగా నినాదాలు

న్యూఢిల్లీ,జనవరి3 వందలాది మంది జూనియర్ రెజ్లర్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనకు దిగారు. తమ కెరీర్‌లో ఒక కీలకమైన సంవత్సరాన్ని కోల్పోయామని రెజ్లర్లు నిరసనకు పిలుపునిచ్చారు. అయితే ఈ సారి మాత్రం వారంతా ప్రముఖ రెజ్లర్లు అయిన వినేష్ ఫోగట్, బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్‌లకు వ్యతిరేకంగా గళం విప్పారు. వారికి వ్యతిరేకంగా నిరసన చేయడంతో రెజ్లింగ్ సంక్షోభం కొత్త టర్న్ తీసుకుంది. బుధవారం వందలాది మంది రెజ్లర్లు ఉత్తర్ ప్రదేశ్, హర్యానా, ఢిల్లీలోని వివిధ ప్రాంతాల నుంచి జంతర్ మంతర్ చేరుకున్నారు. వీరిలో దాదాపు 300 మంది ఛప్రౌలీ, బాగ్‌పట్ లోని ఆర్యసమాజ్ అఖారా నుంచి వచ్చారు. మరికొందరు నరేలాలోని వీరేందర్ సింగ్ రెజ్లింగ్ అకాడమీ నుంచి వచ్చారు. హఠాత్తుగా ఇంత మంది రావడంతో పోలీసులు వారిని అదుపు చేసేందుకు కష్టపడ్డారు. వీరంతా సాక్షి మాలిక్, బజరంగ్ పూనియా, వినేష్ ఫోగట్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రం సస్పెండ్ చేసిన డబ్ల్యూఎఫ్ఐని పునరుద్ధరించాలని జూనియర్ రెజ్లర్ల కోరారు.కేంద్రానికి, రెజ్లింగ్ ఫెడరేషన్‌కి వ్యతిరేకంగా సాక్షి, బజరంగ్, వినేష్ గళం విప్పిన ఇదే చోట ప్రస్తుతం వారు వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. గతేడాది నుంచి రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడనే ఆరోపణలతో ముగ్గురు ఏస్ రెజ్లర్లు ఆందోళన నిర్వహించారు. బ్రిజ్ భూషణ్‌ని తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే ఇటీవల బ్రిజ్ భూషన్ స్థానంలో ఆయన సన్నిహితుడు సంజయ్ సింగ్ ఫెడరేషన్ ఎన్నికల్లో గెలుపొంది, డబ్ల్యూఎఫ్ఐ చీఫ్‌గా ఎన్నికయ్యారు. అయితే ఈ ఎన్నికలను కూడా ముగ్గురు రెజ్లర్లు తప్పుపట్టారు. బజరంగ్ పూనియా తనకు ఇచ్చి పద్మ శ్రీని కేంద్రానికి వాపస్ ఇస్తానని ప్రకటించడంతో పాటు సాక్షి మాలిక్ రెజ్లింగ్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది.ఈ నేపథ్యంలో కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ, కొత్తగా ఎన్నికైన డబ్ల్యూఎఫ్ఐ కార్యవర్గాన్ని సస్పెండ్ చేసింది. నిబంధనలు, నియమాలకు వ్యతిరేకంగా ప్రవర్తించారని చెబుతూ సస్పెన్షన్ విధించింది. ఇండియన్ ఒలింపిక్స్ ఆర్గనైజేషన్‌కి రెజ్లింగ్ బాధ్యతలు నిర్వహించాలని కోరింది.

## స్కూల్స్‌కు సంక్రాంతి సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి పండుగకు సంబంధించి అధికారికంగా పాఠశాలలకు సెలవులను ప్రకటించింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో జనవరి 12 నుంచి 17వ తేదీ వరకు సెలవులు ఉంటాయని ప్రభుత్వం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది.వివరాల ప్రకారం.. సంక్రాంతి పండుగకు తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు సెలవులను ప్రకటించింది. జనవరి 12 నుంచి 17వ తేదీ వరకు సెలవులు ఉంటాయని తెలిపింది. ఈ క్రమంలోనే మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని స్కూళ్లకు ఈ సెలవులు వర్తిస్తాయని పేర్కొంది. ఇక, జనవరి 13న రెండో శనివారం కాగా.. 14న భోగి, 15న సంక్రాంతి, 16న కనుమ పండుగలు ఉన్నాయి.

## సమ్మె ముగిసింది.. రోడ్డెక్కిన ట్రక్కులు

న్యూ ఢిల్లీ, జనవరి 3 హిట్ అండ్ రన్ కేసుల్లో ప్రతిపాదిత కఠిన చట్టాలను నిరసిస్తూ లారీలు, ట్రక్కుల డ్రైవర్లు చేపట్టిన సమ్మె మంగళవారం దేశవ్యాప్త గందరగోళానికి, అత్యవసర సేవల్లో తీవ్ర అంతరాయానికి దారి తీసింది. ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు కూడా సమ్మెలో పాల్గొన డంతో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ కొరత ఏర్పడింది. సమ్మె రోజుల పాటు కొనసాగు తుందన్న వార్తల నేపథ్యంలో దేశమంతటా వాహనదారులంతా పెట్రోల్ బంకులకు పోటెత్తారు.
దాంతో ఎక్కడ చూసినా బంకుల ముందు భారీ క్యూ లైన్లే దర్శనమిచ్చాయి. ఇది నగరాలు, పట్టణాల్లో భారీ ట్రాఫిక్ జామ్‌లకు దారితీసింది. అత్యధిక బంకుల్లో చూస్తుండగానే నిల్వలు అడుగంటి నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. వంట గ్యాస్ సిలిండర్లతో పాటు కాయగూరలు, ఇతర నిత్యావసరాల సరఫరా కూడా నిలిచిపోయి జనం తీవ్ర ఇక్కట్ల పాలయ్యారు. కేంద్రంతో ఆలిండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఏఐఎంటీసీ) జరిపిన చర్చలు ఎట్టకేలకు మంగళవారం రాత్రికి ఫలించాయి. కొత్త చట్టాన్ని ఇప్పటికిప్పుడే అమలు చేయడం లేదని కేంద్రం తరఫున హోం శాఖ కార్యదర్శి అజయ్ భల్లా వారికి హామీ ఇచ్చారు. దానిపై ఏఐఎంటీసీతో లోతుగా చర్చించాకే నిర్ణయం తీసుకునేలా అంగీకారం కుదిరిన్నట్టు సంఘం చైర్మన్ మల్కిత్‌సింగ్ బల్ తెలిపారు. దాంతో సమ్మె విరమిస్తున్న ట్టు సంఘం ప్రకటించింది

## పెరుగుతున్న జపాన్ భూకంప మృతుల సంఖ్య

టోక్యో, జనవరి 3 జపాన్‌లో సంభవించిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య పెరు గుతోంది. మంగళవారం ఉదయం దాకా 13గా ఉన్న మృతుల సంఖ్య సాయంత్రానికి 63కి చేరు కుంది . మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. భవ నాలు కూలడం, అగ్నిప్రమాదాల కార ణంగానే ఎక్కువ మంది చనిపోయారు. క నీగట, టొయామ, ఫుకూయ్, గిఫూ నగరాల్లో భారీ సంఖ్య లో క్షతగాత్రులను గుర్తించారు. 45 వేలకు పైగా ఇళ్లకు విద్యు త్ సరఫరా నిలిచి పోయింది. పలు ప్ర ధాన రహదారులు పని చేయలేదు. ఫలితంగా సహాయక చర్య ల్లో పాలు పంచుకుంటున్న వైద్యులు, ఆర్మీ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సోమవారం మ ధ్యాహ్నం సమయంలో 7.6 తీవ్రతతో పెను భూకంపం సంభవించిన విషయం తెలిసిందే.
మరోవైపు, టోక్యోలోని హనెడా విమానాశ్రయంలో మంగళవారం రెండు విమానాలు ఢీకొట్టుకు న్నాయి. సపోరో నగరంలోని షిన్ చిటోస్ విమానాశ్రయం నుంచి బయల్దేరిన జపాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన జేఏఎల్ 516 విమానం హనెడా విమానాశ్రయంలో దిగుతున్న (ల్యాండింగ్) సమయంలో కోస్టు గార్డు (తీర రక్షక దళం) విమానాన్ని ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ప్యాసింజర్ విమానం మంటల్లో చిక్కుకుంది. విమానంలో ఉన్న ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్త మైన ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, అగ్నిమాపక అధికారులు సహాయక చర్యలు చేప ట్టా రు. విమానంలో ఉన్న 379మంది ప్రయాణికులు, సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో కోస్టుగార్డు విమానంలో ఉన్న అయిదుగురు సిబ్బంది దుర్మరణం పాలయ్యారు. పైలట్ ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటనలో ప్యాసింజర్ విమానం(ఎయిర్ బస్ ఏ-350) పూర్తిగా దగ్ధమైంది. భూకంప బాధితులకు సాయం చేసేందుకు వెళ్తున్న క్రమంలో కోస్టు గార్డు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.
కోస్టు గార్డు విమానం హనెడా ఎయిర్‌పోర్టు నుంచి పశ్చిమ జపాన్‌లోని నిజటాకు బయల్దేరాల్సి ఉంది. రన్ వే క్లియరెన్స్ కోసం వేచి చూస్తోంది. అంతలోనే జేఏఎల్ 516 విమానం ల్యాండ్ అయి దానిని ఢీ కొట్టింది.

## మెట్రోరైలు విస్తరణపై స్పష్టత ఇచ్చిన రేవంత్ సర్కార్



హైదరాబాద్, జనవరి 3 హైదరాబాద్ నగరంలో మెట్రోరైలు విస్తరణపై కొత్త ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గతం లో ప్రతిపాదించిన కొన్నింటిని నిలిపేస్తూ.. మరికొన్నింటిని కొనసాగిస్తూ.. కొత్తగా కొన్ని మార్గాల్లో పొడిగించాలని నిర్ణయించింది. ఎక్కువ ప్రాంతాలను కలిపేలా మార్గాలను నిర్దేశిం చింది. ఐదు మార్గాలలో 76 కి.మీ. మేర మెట్రో విస్తరణ తమ ప్రాధాన్యమని స్పష్టం చేసింది. ఐటీ కారిడార్‌కు ఇప్పటివరకు సరైన ప్రజారవాణా లేదు. రాయదుర్గం వరకే మెట్రో ఉంది. దీంతో ఇక్కడి నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ చేరుకోవడానికి ఉదయం గంటన్నరపాటు ట్రాఫిక్‌లో నరకంగా ఉంటోంది. కొత్తగా విస్తరించే మార్గాల్లో రాయదుర్గం నుంచి గచ్చిబౌలి, విప్రో, అమెరికన్ కాన్సులేట్, ÷నాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు 12 కి.మీ. నిర్మించనున్నారు. దీంతో ట్రాఫిక్ కష్టాల నుంచి ఊరట లభి స్తుంది. మరోవైపు ఎక్కువ మంది ప్రయోజనం కల్గించే మార్గాలపై కొత్త ప్రభుత్వం దృష్టి సారించిం ది. జాతీయ రహదారి కూడలిలో..: బెంగళూరు జాతీయ రహదారి సిటీలోకి ప్రవేశించే ఆరాంఘర్ వద్ద నిత్యం ఎంతో రద్దీగా ఉంటుంది. దూర ప్రాంత బస్సుల కోసం ఇక్కడే ఎక్కువ మంది ఎదురు చూస్తుంటారు. ఈ ప్రాంతానికి మెట్రో అనుసంధానం లేకపోవడంతో సిటీకి చేరుకోవడానికి ట్రాఫిక్‌లో ఎక్కువ సమయం పడుతోంది. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఎల్బీనగర్ నుంచి చంద్రాయణగుట్ట జంక్షన్, అక్కడి నుంచి ఆరాంఘర్ వరకు మెట్రోని విస్తరించాలని నిర్ణయించి అధ్యయనం చేయాల ని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. 19 కి.మీ. ఉండే ఈ మార్గం కొత్త హైకోర్టు నిర్మించే ప్రాంతాన్ని కూడా కలుపుతుంది.

## మరింతగా పెరిగిన చలి..


- ఆ రాష్టాల్లో పరిస్థితి ఇదే!

న్యూఢిల్లీ, జనవరి 3ః ఉత్తరాది రాష్టాల్లో చలి మరింతగా పెరిగింది. దట్టమైన పొగమం చు కూడా కమ్ముకుం టోంది. జమ్మూ కాశ్మీర్ నుండి బీహార్, పంజాబ్ వరకు, హర్యానా నుండి తూ ర్పు ఉత్తరప్రదేశ్ వరకు చలి తీవ్రత మరింతగా పెరిగింది. హిమాచల్‌లోని కుకుమ్‌సేరిలో ఉష్ణోగ్రత లు మైనస్ 7.5 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. పహల్గామ్‌లో మైనస్ 6.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పర్వతప్రాంతాల్లో కురుస్తున్న హిమపాతం కారణంగా, దేశ రాజధాని, దాని పరిసర ప్రాంతాలలో మంగళవారం రోజంతా చలిగాలులు కొనసాగాయి. ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత 8.3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది.ఎత్తయిన పర్వత శిఖరాలపై మంచు కురుస్తుండ టంతో కాశ్మీర్ లోయ తీవ్రమైన చలిలో చిక్కుకుంది. జమ్మూ కాశ్మీర్‌లో పొగమంచు కారణంగా రైలు, విమాన సర్వీసులు దెబ్బతింటున్నాయి. శ్రీనగర్ వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం జనవరి 4, 5 తేదీలలో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలతో పాటు మంచు కురిసే అవకాశం ఉంది. జనవరి 8న కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉండనున్నాయి.

## కర్తవ్య పాలనకు బగవద్గీత అవసరం (ఆధ్యాత్మికం)

తిరుమల,జనవరి3 భగవద్గీత ఏ కాలినకైనా మంచిని ఉపదేశించి..కర్తవ్య నిర్వహణ ఎలా చేయాలో బోధిస్తుంది. దీనిని అర్థం చేసుకుంటే.. అనుసరించే మార్గాలను సాధించుకోవచ్చు. భగవద్గీత శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి కర్తవ్య నిర్వహన ఎట్లా చేయాలో తెలియక తపన చెందే హృదయానికి ఉపశమనంగా అనుగ్రహించినటువంటి మహోపదేశం. అర్జునుడికే కాదు, కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకి సందిగ్ధతకి సమాధానంగా భగవద్గీత ఈ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది. ఇది ఏ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది. ఏ పని ఎట్లా చేయాలి, ఎంత వరకు చేయాలి అనే సంశయం కలిగిన వ్యక్తికి ఒక శ్రేయ సాధనంగా భగవద్గీత ఉపయోగపడుతుంది. నాకు కర్తవ్యం ఏమిటో తెలియట్లేదు కానీ, 'ఏ శ్రేయస్యం నిశ్చితం భూహితన్మే' నేను శ్రేయస్సుని కోరుకుంటున్నాను, నాకేది శ్రేయస్సో అది చెప్పు అని అర్జునుడు అడిగినది. శ్రేయస్సుని పొందాలి అనుకున్నవాడికే ఏమైనా చెప్పడం అవసరం, ఆ శ్రేయస్సు కోరే వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా అందరికి అందేలా శ్రీకృష్ణ భగవానుడు అందించిన ఉపదేశమే భగవద్గీత. అది వ్యక్తి గతంగా చిన్న స్థాయిలో కావచ్చు, యువ స్థాయిలో కావచ్చు, ఒక గృహస్తుగా జీవించే వ్యక్తి స్థాయిలో కావచ్చు, లేక వ్యాపారమో, వాణిజ్యమో, ఔద్యోగికమో ఏదో రకమైన శ్రేయస్సుని పొందాలి, అది అత్మోజ్జీవనకరమై ఉండాలి అనే వ్యక్తికి భగవంతుడు చేసిన అతి శక్తి వంతమైన ఉపదేశమే శ్రీమద్భగవద్గీత. మనకూ సంశయాలు తీరుతాయి, చేయాల్సిన కర్తవ్యం గుర్తిస్తాం. చేసే తెలివి కలుగుతుంది. జీవితాన్ని సుఖమయం చేసుకుంటాం. ఉపద్రవాలు వస్తూనే ఉంటాయి, అవి ఉపశమించాలి, అపన్నులైన వ్యక్తులను ఆదుకొనే హృదయ సౌకుమార్యం ఏర్పడాలి. మనం చెదరకుండా ఉండేందుకు మనో ధైర్యం ఏర్పడాలి. ఇవన్నీ కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిద్దాం. అందుకు నిశ్చల మనస్సుతో భగవద్గీతను అర్థం చేసుకుని ఆచరిస్తే అన్నీ విజయాలే వరిస్తాయి.

## ఈ నెల 5న దావూద్ చిన్ననాటి ఇల్లు వేలం



న్యూఢిల్లీ, జనవరి ః ముంబై వరుస బాంబు పేలుళ్ల నిందితుడు, ఉగ్రవాది దావూద్ ఇబ్రహీం చిన్న నాటి ఇంటితో పాటు అతడి కుటుంబానికి చెందిన మూడు వ్యవసాయ భూములను ఈ నెల 5న వే లం వేయనున్నారు. ఈ ఆస్తులన్నీ ముంబాకే గ్రామంలో ఉన్నాయి. చట్ట ప్రకారం సీజ్ చేసిన ఈ ఆస్తుల మొత్తం విలువ రూ.19 లక్షలు. దావూద్ ఇబ్రహీంకు చెందినని కావడం వల్ల వీటిని అమ్మ డానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో వీటిని వేలం వేయాలని అధికారులు నిర్ణయించారు. వేలంలో పాల్గొనడానికి ఈ నెల 3లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

## ఇజ్రాయెల్ దాడిలో హమాస్ అగ్ర నేత అరొరీ మృతి



బీరుట్, జనవరి 3ః లెబనాన్ రాజధాని బీరుట్ శివారు ప్రాంతంలో ఇజ్రాయెల్ జరిపిన డ్రోన్ దాడిలో హమాస్ అగ్ర నేత, మిలిటెంట్ విభాగం వ్యవస్థాపకుల్లో ఒకడైన సలేహ్ అరొరీ మృతి చెందాడు. డ్రోన్ దాడితో చోటుచేసుకున్న పేలుడులో ఆరుగురు మృతి చెందినట్లు లెబనాన్ అధికార వార్తా సంస్థ వెల్లడించింది. అందులో అరొరీ ఉన్నట్లు తెలిపింది. అయితే ఈ ఘటనపై స్పందించేం దుకు ఇజ్రాయెల్ నిరాకరించింది. హెజ్‌బొల్లాకు గట్టి పట్టున్న ప్రాంతమైన దక్షిణ బీరుట్ శివారులో ఈ ఘటన జరగడం కలకలం రేపింది. అరొరీ హత్య నేపథ్యంలో యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# గ్యారెంటీ పథకాలు అర్హులైన అందరికీ అందుతాయి

- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



మహబూబాబాద్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ అభయహస్తం 6 గ్యారంటీ పథకాల పంపిణీలో ఎలాంటి తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాలను అతి తక్కువ సమయంలోనే అమలు చేయడానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దశలవారీగా 6 పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పని చేస్తామన్నారు. గత ప్రభుత్వం అధికారాన్ని కల్పించిన రాష్ట్ర ప్రజల పట్ల ఏనాడు పట్టింపు చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలవారీగా ప్రజలు ఎలాంటి అనుమాన పడాల్సిన అవసరం లేదన్నారు. గ్యారెంటీ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారెంటీగా అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద వీరన్న, ఉప సర్పంచ్ వేణు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత, గ్రామ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ముఖ్యమంత్రి సందేశం

- చదివి వినిపించిన టీం లీడర్ రాం నర్సయ్య




వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 9వ, కౌన్సిలర్ మంచాల రామకృష్ణ అధ్యక్షతన బుధవారం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ హాజరైనారు. వార్డుసభ నిర్వహించగా టీం లీడర్ గా వ్యవహరిస్తున్న అగ్రికల్చర్ అధికారి రాం నర్సయ్య ముఖ్యమంత్రి సందేశం సభలో చదివి వినిపించారు. అనంతరం వార్డు ప్రజల దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ శ్రీధర్ అకాల మరణం

- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి



మంగపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మంగపేట మండలం ఎంపీడీఓ బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీధర్ బుధవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క
ఎంపీడీఓ శ్రీధర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంపీడీఓ శ్రీధర్ మృతి మంగపేట మండలానికి తీరని లోటని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్




వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం కాకతీయ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాని కళాశాలలో సైబర్ జాగ్రోక్త దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, సైబర్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలన్నారు. మొబైల్ ఫోన్ కు ఈమెయిల్ కు వచ్చే మెసేజ్ ల పట్ల, ఏదైనా సోషల్ మీడియా సమాచారానికైనా స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డ్ ల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి స్పందించవద్దన్నారు. వివిధ కంపెనీల నుంచి క్రెడిట్ కార్డ్ పొందేందుకు అర్హత సాధించినట్లు వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను స్వైపింగ్ చేసే సమయంలో పిన్ నెంబర్ ఎవరికి తెలపకుండ స్వయంగా వారే నమోదు చేసుకోవాలన్నారు. తమ క్రెడిట్, డెబిట్ కార్డులను అపరిచిత వ్యక్తులకు, సొంత వారికి సైతం ఇవ్వకూడదన్నారు. కొన్ని రకాల టార్గెట్ టాస్కులతో సైబర్ నేరగాళ్లు ఫోన్లకు మెసేజ్ లను చేస్తున్నారు. ముఖ్యంగా ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఫాలో అవుతూ వాటి స్క్రీన్ షాట్లను పంపి నగదు అందజేస్తామని వచ్చే పోస్టులు అవాస్తవ సందేశాలను నమ్మకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్ పేమెంట్ సమయంలో క్యూఆర్ కోడ్లను సరైనదిగా ఉన్నాయో లేవో సరిచేసుకుని నగదు లావాదేవీలు చేసుకోవాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే కస్టమర్ కేర్ కు సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. వివిధ విభాగాలుగా సైబర్ మోసగాళ్ళు ప్రజలపై గురిపెట్టె అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆన్లైన్లో జరిగే లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండి, సైబర్ నెరగాళ్ల మోసాలకు బలికావద్దన్నారు. మహిళలు,చిన్నారులు జాగ్రత్తలు పాటిస్తూ, ఎలాంటి ఇబ్బందులు అవాంఛనీయ సంఘటనలు ఎదురైనా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ చైల్డ్ లైన్ ఫిర్యాదుకు 1098, సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930, పోలీస్ సహాయం కోసం డయల్ 100 కు సమాచారం అందజేయాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం అధిక ప్రాచుర్యంలో ఉన్న కొరియర్ సర్వీసుల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆన్లైన్లో బుక్ చేసిన వస్తువులు ఉన్నాయో లేదో చూసిన అనంతరమే నగదును కొరియర్ సర్విస్ ఏజెంట్లకు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో మోసపోయే అవకాశాలు ఎక్కువ శాతం నమోదు అవుతున్నాయని తెలిపారు. ఆన్లైన్ వ్యాపారం చేసే సమయాల్లో నగదును పెట్టుబడిగా చేస్తున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ఆన్లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తో పాటు కస్టమర్ కేర్ నుంచి తమకు ఫోన్ చేస్తున్నామని వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని ఏసీపీ సూచించారు. ఈ సదస్సులో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ, కేయుసి ఇన్స్ స్పెక్టర్ అబ్బయ్య, ఎస్.ఐ సురేష్, శివాని కాలేజీ ప్రిన్సిపాల్ తో పాటు సైబర్ క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే 193వ జయంతి




తొర్రూరు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: కుల, మత భేదాలకు అతీతంగా సమసమాజ ప్రేమ స్వరూపిని సావిత్రిబాయి పూలే జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలో 193 వ, జయంతి పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంటరానితనం అసమానతలు విద్యతోనే రూపుమాపడం సాధ్యపడుతుందని మహిళలతో పాటు అందరికీ విద్య నేర్పిన మొదటి మహిళ గురువు సావిత్రిబాయి పూలే, వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డోనుక దర్గయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దర్గయ్య మాట్లాడుతూ సంఘసంస్కర్తగా, రచయితగా విభిన్న వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన మహనీయురాలు సావిత్రిబాయి అంటూ కొనియాడారు. బహుజనులందరికి విద్య నేర్పించాలని సంకల్పంతో తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో పాఠశాలను ఏర్పాటు చేసి, అందరికీ విద్య నేర్పిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళలకు చదువులు నేర్పుతున్న క్రమంలో అగ్రవర్ణాల వారు సావిత్రిబాయి పూలేని ఎన్నో అవమానాలకు గురిచేసినా ఎదుర్కొని, పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. నేటి మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని తమ హక్కులను సాధించుకునేందుకు ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈనెపల్లి వెంకటస్వామి, దంతాలపల్లి సోమలింగం, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ప్రజలను కోరారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కడారి గూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో కలెక్టర్ ప్రావిణ్య పాల్గొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ అభయహస్తం పథకాలకు అధికారులు ఇచ్చిన పారాలతో అర్జీలు పెట్టుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్, కార్యక్రమ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# పోలీస్ కమిషనర్ ని కలిసిన సాంగ్లీ జిల్లా కలెక్టర్



వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా కలెక్టర్ డాక్టర్ రాజ దయానిధి బుధవారం ఇతరత్రా కారణాల వల్ల వరంగల్ చేరుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ని మార్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పూల మొక్కను అంద జేసిశుభాకాంక్షలుతెలిపారు. అనంతరం అధికారు లిద్దరూ ఇరు పలు అంశాలపై చర్చించుకున్నారు.

# ఉపాధిహామీ పథకాన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్న కేంద్రం

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య



మహబూబాబాద్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పెరుమండ్ల జగన్నాథం భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాగుల శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం సమావేశమైనారు. ఈ సమావేశానికి హాజరైన సిపిఎం పార్టీ కేంద్రకమిటి సభ్యులు జి.నాగయ్య మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ కి ఆధార్ లింక్ చేయడం అంటే చట్టాన్ని వ్యతిరేఖించడమేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తే, ఇప్పుడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆ పథకాన్ని తొలగించే ప్రయత్నం చేస్తుందన్నారు. దీంతో కోట్లాదిమంది ఉపాధి కూలీలు నష్టపోవడం ఖాయమని అన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాల్ని విమర్శిస్తూ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఇప్పటికైనా ఆధార్ లింక్ ప్రయ త్నాల్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఉపాధి హామీ కూలీలను ఐక్యం చేసుకుని ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సభ్యులు గుణగంటి రాజన్న, ఆకుల రాజు, సుర్ణపు సోమయ్య, అల్వాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి దేవాలయం సందర్శించిన దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్

- స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు



వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ మహానగరంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వి. అనిల్ కుమార్ సందర్శించారు. వారి వెంట వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ టి. శ్రీకాంతా రావు వున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని చేరుకున్న కమిషనర్ కి సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి శేషుభారతి, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషులు ఘన స్వాగతం పలికారు. మొట్టమొదటిగా ఆదిశంకరులను, వల్లభ గణపతిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం లోకి ప్రవేశించి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ మహా మండపంలో కమిషనర్ అనిల్ కుమార్ కి వేదపండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహిం చారు. అనంతరం అమ్మవారి శేష వస్త్రము లు బహుకరించి, తీర్థ ప్రసాదాలు అందచే శారు. మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయాల కార్యనిర్వహణాధికారి రాజేంద్ర, వరంగల్ దేవాదాయ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ వీరస్వామి, పరిశీలకులు సంజీవ రెడ్డి తదితరులు ఉన్నారు.

గురువారం
4 జనవరి 2024
జర్నలిస్ట్ వార్త

## వృద్ధురాలిని హత్యచేసిన నేరస్తుల అరెస్టు



ఐనవోలు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన గోనే సోమలక్ష్మి(70) డిసెంబర్ 26వ, మృతి చెందిన ఘటన తెలిసిందే. మృతురాలి కుమారుడు మల్లయ్య ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి బుధవారం వృద్ధురాలిని హత్య చేసిన అసలు నేరస్తులను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఐనవోలు ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కేసు దర్యాప్తులో ఇంటి పక్కనే ఉన్న గోనె మధు డిసెంబర్ 17న మరణించారు. అతని తండ్రి, అతని కుమారుడు అనిల్ సోమలక్ష్మి మంత్రాలతోనే చనిపోయినట్టుగా భావించి, ఇంటి ప్రక్కనే ఉన్న గోనె సోమలక్ష్మికి అప్పుడప్పుడు దేవుడు వస్తాడు కాబట్టి ఆమె కారణంగానే మధు చనిపోయినట్లు భావించిన వారు ఒక పథకం ప్రకారం గోనె సోమలక్ష్మి వాళ్ళ ఇంటిముందు నిద్రిస్తున్న క్రమంలో ఉద్దేశపూర్వకంగా డిసెంబర్ 26 రోజున రాత్రి ఒక ప్రణాళిక ప్రకారం గోనె రాజు అలియాస్ పెద్దరాజు, అతని కుమారుడు అనిల్, అతని తోటి అల్లుడైన పెండ్లి యుగేందర్ గ్రామం మొండ్రాయి, ముస్కు రాజశేఖర్,
గోనె రాజు యొక్క అల్లుడు అనుమల రంజిత్ 5 మంది కలిసి రాత్రి సమయంలో సమయంలో తలపై బలంగా కొట్టి చంపేశారు. ఆ తర్వాత మళ్లీ ఆమె మృతదేహాన్ని నిర్మాణంలో వున్నా గోడల మద్య పెట్టారు. మృతురాలిని సాయిలు అప్పుడప్పుడు కొట్టేవాడు, అందువల్ల అతనిపై నేరం పడుతుందని ఉద్దేశంతో మళ్లీ మంచంపై పడుకోబెట్టి, దుప్పటికప్పి అక్కడ నుంచి వెళ్లిపోయినట్లు దర్యాప్తులో తేలిందని తెలిపారు. ఈ కేసులో నలుగురు నేరస్తులను అరెస్ట్ చేసి, కోర్ట్ కు తరలించడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి అనుమల రంజిత్ నేరస్తుడు పరారిలో ఉన్నట్లు తెలిపారు.

## సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– రాయపర్తి తహసిల్దార్ ఎం శ్రీనివాస్



రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన సంక్షేమ పథకాలకు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఎం శ్రీనివాస్,ఎంపిడిఓ జి కిషన్, ఏఓ గుమ్మడి వీరభద్రం తెలిపారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని సూర్య తండా, ఏకె తండా, గన్నారం గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలకు ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తు దారులతో మాట్లాడి ఏఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారని దరఖాస్తుదారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారులకు దరఖాస్తు నింపడంలో అధికారులు, సిబ్బంది సహకరించాలని కోరారు. వారి వెంట సర్పంచ్ లు గారే నర్సయ్య, మూడు రంగమ్మ, మునావత్ అమ్మిమంజ్యా నాయక్, కుక్కల భాస్కర్, ఎంపీటీసీలు బిల్లా రాధిక సుభాష్ రెడ్డి, ఐత రాంచందర్, ఉప సర్పంచ్ మహిమూద్, రవీందర్, పంచాయితి కార్యదర్శులు గుగులోత్ అశోక్, రవీందర్, రోజా, మూడు చక్రు, బొడ జగన్, పోగుల కొండ వేణు తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ గ్యారెంటీ పథకాల అమలు

– పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు




పెద్దపల్లి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబం దరఖాస్తు నమోదు చేసేలా పంచాయతీ కార్యదర్శి బాధ్యత తీసుకోవాలన్నారు.
దశల వారీగా ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేయాలన్నారు. యాసంగి పంటకు సాగునీటి కొరత లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు.
సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. బుధవారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.
గ్రామసభలలో ముందస్తుగా ప్రజా పాలన కార్యక్రమం ఉద్దేశించి వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు.
అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట అమలు చేసే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంపు పథకాలను అమలు చేశామని తెలిపారు.
అభయహస్తం మిగిలిన గ్యారెంటీ పథకాల అమలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వెనక్కి తగ్గకుండా అర్హులందరికీ గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని అన్నారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాల అమలులో ఎట్టి పరిస్థితిలో అవినీతికి ఆస్కారం ఉండదని, ప్రభుత్వ పథకాలను అర్హులకు దశలవారీగా పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని అన్నారు.
ప్రజాపాలన కార్యక్రమం క్రింద మిగిలిన గ్యారెంటీ పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ప్రజలంతా తమ దరఖాస్తులు నమోదు చేయాలని సూచించారు. జనవరి 6 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలో ఉన్న అర్హులైన ప్రతి కుటుంబంచే ప్రజాపాలన కార్యక్రమం క్రింద గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో రేషన్ కార్డులు లేనివారు, ప్రజాపాలన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో రేషన్ కార్డు కోసం దరఖాస్తు సమర్పించాలి అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని అన్నారు.
మహాలక్ష్మి , రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల అమలు కోసం అర్హులను పూర్తి పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని, ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను కంప్యూటర్లో నమోదు చేయడం జరుగుతుందని, అనంతరం అర్హులను ఎంపిక చేసి, ప్రతి అర్హుడికి లబ్ధి చేకూరే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, జడ్పిటిసి స్వరూప ప్రకాష్ రావు, ఎంపీటీసీ నిర్మల, ఎంపీఓ ఫయాజ్ అలీ, గ్రామ సర్పంచ్ అంజలి అనంతరెడ్డి, ఉప సర్పంచ్ రాజు, ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు పొడిగింపు

– రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్



పెద్దపల్లి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని బుధవారం రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్,(డిఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని అన్నారు. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బంది కల్పించడం, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంతో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞల నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.
ఈ నిషేధాజ్ఞలు 01-01-2024 నుండి 01-02-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించి, ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారు. కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏ ప్రాంతాల్లో, ఏ మేరకు, ఏ స్థాయిలో మైక్ సెట్ లు వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఐపీసీ,188, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## జనవరి 31 లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

– అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



పెద్దపల్లి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి, జనవరి 31 లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో ఖరీఫ్ 2022-23 సీజన్ కు సంబంధించి సిఎంఆర్ రైస్ డెలివరీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్లు ఎఫ్.సి.ఐ కి సిఎంఆర్ రైస్ డెలివరీ చేయడంలో ఎదురయ్యే ఇబ్బందులపై చర్చించారు.
అనంతరం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ బాకీ ఉన్న బియ్యాన్ని జనవరి 31 గడువు లోగా ఎఫ్.సి.ఐ కి డెలివరీ చేయాలని ఆదేశించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ అప్పగించే విషయంలో జాప్యం చేస్తున్న రైస్ మిల్లర్ల పట్ల అదనపు కలెక్టర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రైస్ మిలర్లు సరిగ్గా బియ్యాన్ని అప్పగించకపోతే
వారి వద్ద ఉన్న ధాన్యాన్ని సక్రమంగా మిల్లింగ్ చేసిన రైస్ మిల్లులకు బదిలీ చేస్తామని తెలిపారు. సీఎంఆర్ రైస్ డెలివరీపై మిల్లర్లతో మళ్లీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, లక్ష్యాన్ని చేరుకోని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

రాయపర్తి,: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 193 జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్నటువంటి మహిళా ఉపాధ్యాయులైన జి సునీత, ఏం రోజా రాణి, జి మమత, కే రోహిణి దేవి, వి ఉమాదేవి, బి స్వర్ణ, జి శోభ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతమైనటువంటి విద్యా ప్రమాణాలు అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ఉపాధ్యాయులందరూ కంకణబద్ధులై వారి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబి శర్మ, జి ప్రవీణ్ రెడ్డి, కే దేవేందర్,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాతి బిడ్డల ఐక్యమే లక్ష్యం

– మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు రవీందర్

హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యమ సంఘాల వివిధ రంగాల్లో ఉన్న మాదిగ జాతి బిడ్డలను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చి ఐక్యత అభివృద్ధి లక్ష్యంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) పని చేస్తుందని వ్యవస్థా పక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ తెలిపారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. నూటికి 80 సమాజాన్ని ప్రభావితం చేసే రాజకీయ రంగంలో ఐక్యత సాధించకుండా మొత్తం మాదిగ జాతిని ఐక్యం చేయలేమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను రాజకీయంగా తిప్పుకుంటూ ఇతర సామజిక వర్గాలతో సమానంగా ఆర్థికంగా, రాజకీయ పదవులలో గుర్తింపు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగిల్ బిగ్గెస్ట్ కులంగా ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం వచ్చిన మాదిగలకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మాదిగలకు గుర్తింపు కోసం మాస్ ఏర్పడింది. మాస్ ఇక నుంచి మాదిగ జాతిని ఏకం చేయడంతో పాటు రాజకీయ, ఉద్యోగ, పాత్రికేయ, డప్పు కళాకారులతో పాటు విద్యార్థి, యువజన, మహిళా రంగాలలో ఉన్న వారిని ఐక్యం చేస్తూ, వారి ఆర్థిక, రాజకీయ, సామజిక అభివృద్ధి కోసం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్ ) వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దె పాక రవీందర్, సర్పంచ్ కంచర్ల రమేష్, అరూరి రంజిత్ కుమార్, బందుగుల వేణు, కొంగర సుదర్శన్, ధర్మపురి శ్రీనివాస్, ఇసంపల్లి సైదులు,బిర్రు కర్ణాకర్, ఎం కుమారస్వామి, ఎం మహేందర్, పి.రాజు, జె కుమార్, ఎం. కరుణాకర్, డి. ప్రశాంత్, జై. కుమార్, వి. ప్రవీణ్. బి. రాజు, జే. రాజు, తదితరులు పాల్గొన్నారు.



# దేవర కోసం ఓ ప్రపంచాన్ని సృష్టిస్తున్న కొరటాల



దేవర కోసం ఆ ప్రపంచాన్ని సృష్టిస్తున్న కొరటాల శివ దేవరతో పదేళ్ల వెనక్కి వెళ్తున్నారు కొరటాల శివ. అప్పట్లో మిర్చి కు ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ.. దానికి రెండింతలు దేవరపై ఫోకస్ చేస్తున్నారు ఈ దర్శకుడు. ఒక్క ఫ్లాప్‌తోనే కొరటాలలో ఈ రేంజ్ కసి ఎందుకు పెరిగింది..? ఆచార్య ఫలితం ఈయన్ని అంతగా డిస్టర్బ్ చేసిందా లేదంటే ఇంకా ఏదైనా కారణాలున్నాయా..? అసలు దేవర ఎలా వస్తుంది..?


ఇవన్నీ ఎక్స్‌క్లూజివ్ స్టోరీలో చూసేద్దామా.. ఈ పాటలాగే దేవర కూడా అదిరిపోవాలని అహర్నిషలు కష్టపడుతున్నారు కొరటాల శివ.

దేవరతో పదేళ్లు వెనక్కి వెళ్తున్నారు కొరటాల శివ. అప్పట్లో మిర్చి కు ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ.. దానికి రెండింతలు దేవరపై ఫోకస్ చేస్తున్నారు ఈ దర్శకుడు. ఈ పాటలాగే దేవర కూడా అదిరిపోవాలని అహర్నిషలు కష్టపడుతున్నారు కొరటాల శివ. ఒక్క ముక్కలో చెప్పాలంటే.. తన తొలి మిర్చి కోసం ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ దానికంటే రెండింతలు ఎక్కువగా దీనికోసం ప్రాణం పెడుతున్నారీయన. ఆచార్య ఫలితం ఈయన్ని అంతగా డిస్టర్బ్ చేసింది.. అలాంటి డిజాస్టర్ తర్వాత తనను నమ్మిన తారక్‌కు బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని ఏడాదిన్నరగా చెమటోడుస్తున్నారు కొరటాల. కేవలం స్క్రిప్ట్ కోసమే ఆర్నెళ్లు వర్క్ చేసిన కొరటాల.. ప్రీ ప్రొడక్షన్ కోసం మరో ఆర్నెళ్లు తీసుకున్నారు. అన్నీ కుదిరాకే దేవర సెట్స్‌పైకి వచ్చింది. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న దేవర కోసం హాలీవుడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కెమెరా అయిన అలెక్స్ %ూాఖీ%, అర్రీ సిగ్నేచర్ ప్రైమ్ లెన్స్ వాడుతున్నారు కొరటాల. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లు ఇండియన్ స్క్రీన్‌పై నెవర్ బిఫోర్ అన్నట్లు చిత్రీకరిస్తున్నారు. సముద్రం నేపథ్యంలో తెరకెక్కుతున్న కావడంతో విజువల్ ఎఫెక్ట్స్ భారీగానే ఉండబోతున్నాయి. పైగా ఇది రెండు భాగాలుగా రాబోతుంది. క్లైమాక్స్‌లో పార్ట్ 2కి సంబంధించిన లీడ్ ఇవ్వనున్నారు కొరటాల. జాన్వీ ఈ తోనే పరిచయం అవుతున్నారు. దేవరతో హిట్ కొట్టి.. ఆచార్య గాయానికి మందేయాలని చూస్తున్నారు కొరటాల. అందుకే అన్నీ దగ్గరుండి చూసుకుంటున్నారు. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటుంది. చుట్టూ సముద్రం, మధ్యలో పడవ, సముద్రాన్ని ఏలడానికి వచ్చే దేవరలా రాజసంగా నిలబడిన జూనియర్ ఎన్టీఆర్ అన్నీ అదిరిపోయాయి. జనవరి 8న ఈ చిత్ర టీజర్ విడుదల కానుంది. సైఫ్ అలీ ఖాన్ ఇందులో విలన్‌గా నటిస్తున్నారు. అనిరుధ్ సంగీతం దేవరకు ప్రధానాకర్షణ. ఎప్రిల్ 5న దేవర మొదటి భాగం విడుదల కానుంది.




# జనవరి 5న అయలాన్ ట్రైలర్


సంక్రాంతి సీజన్ ని టార్గెట్ చేస్తూ ఇప్పటికే తెలుగులో చాలా మంది స్టార్ హీరోలు తమ సినిమాలని రిలీజ్ రేస్ లో నిలబెట్టారు. వీటికే థియేటర్స్ దొరుకుతాయో లేదో అనుకుంటూ ఉంటే తమిళ డబ్బింగ్ సినిమాలు కూడా విడుదల కానున్నాయి. ఇందులో హీరో శివ కార్తికేయన్ నటించిన 'అయలాన్' కూడా ఉంది. దీపావళి పండగ గిఫ్ట్ గా నవంబర్ 10న రిలీజ్ కావాల్సిన అయలాన్ సినిమా 2024 సంక్రాంతికి వాయిదా పడింది. విజువల్ ఎఫెక్ట్స్ డిలే అవుతుండడంతో మేకర్స్ వాయిదా నిర్ణయాన్ని తీసుకున్నారు. సంక్రాంతి బర్త్ కన్ఫర్మ్ చేసుకున్న అయలాన్ సినిమా ప్రమోషన్స్ ని స్టార్ట్ చేసి ఇప్పటికే టీజర్, సాంగ్స్ ని రిలీజ్ చేసారు. హై టెక్నీకల్ వాల్యూస్ తో కోలీవుడ్ లో గేమ్ ఛేంజర్ గా అయలాన్ రూపొందుతుంది అనే విషయాన్ని ఆడియన్స్ లోకి ఎక్కువగా తీసుకోని వెళు _న్నారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గర పడుతూ ఉండడంతో అయలాన్ ట్రైలర్ ని రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసారు మేకర్స్. ఈ ట్రైలర్ ని జనవరి 5న రిలీజ్ చేస్తున్నట్టుగా చిత్ర యూనిట్ అనౌన్స్ చేశారు. ట్రైలర్ కోసం చాలా రోజులుగా వెయిట్ చేస్తున్న శివ కార్తికేయన్ ఫ్యాన్స్ ఇప్పటినుంచే సోషల్ మీడియాలో అయలాన్ ట్యాగ్ ని ట్రెండ్ చేసే పనిలో ఉన్నారు. సైన్స్ ఫిక్షన్ డ్రామాగా రూపొందిన ఈ మూవీని రవికుమార్ డైరెక్ట్ చేశాడు. రెహమాన్ మ్యూజిక్, భారి విజువల్ ఎఫెక్ట్స్%ూా% ఈ రెండు ఎలిమెంట్స్ అయలాన్ సినిమాని అవుట్ స్టాండింగ్ ప్రాజెక్ట్ గా నిలబెడతాయని కోలీవుడ్ వర్గాలు మాట్లాడుకుంటున్నాయి. శివ కార్తికేయన్ మార్కెట్ కన్నా ఎక్కువ బడ్జెట్ తో అయలాన్ సినిమాని నిర్మిస్తున్నారు, దీంతో అగ్రెసివ్ గా ప్రమోషన్స్ చేయాల్సి వస్తుంది. మరి శివ కార్తికేయన్ ఎంతవరకు ఈ మూవీని ఆడియన్స్ లోకి తీసుకోని వెళ్తాడు? పాన్ ఇండియా మార్కెట్ ని టార్గెట్ చేస్తాడా లేక సౌత్ కి మాత్రమే పరిమితం అవుతాడా అనేది చూడాలి.




# ఓటీటీ లోకి వచ్చేస్తున్న యానిమల్ మూవీ..?

బాలీవుడ్ స్టార్ హీరో రణ్ బీర్ కపూర్, అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగ కాంబో లో వచ్చిన యానిమల్ మూవీ గత ఏడాది డిసెంబర్ 1 న విడుదల అయి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సందీప్ అర్జున్ రెడ్డి సినిమా తో ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్ గా మారిపోయాడు.ఆతర్వాత ఇదే సినిమాను బాలీవుడ్ లో తెరకెక్కించి మరో సారి బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్నాడు. ఇక ఇప్పుడు యానిమల్ సినిమా తో సంచలన హిట్ ను అందుకున్నాడు.బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్, రష్మిక మందన్న కలిసి నటించిన ఈ సినిమాకు తెలుగు, హిందీలో మంచి రెస్పాన్స్ వచ్చింది.ఇక ఈ ఇప్పుడు ఓటీటీ లోకి ఎప్పుడు వస్తుందా అనే విషయం పై ఆసక్తి నెలకొంది. యానిమల్ మూవీ ఇప్పటికి కూడా కొన్ని చోట్ల స్క్రీనింగ్ అవుతుంది. అయితే ఈ ఓటీటీ రిలీజ్ పై ఇప్పటికే చాలా రూమర్స్ వచ్చాయి. జనవరి 26న స్ట్రీమింగ్ అవుతుందంటూ ఆ మధ్య ప్రచారం జరిగింది . అయితే ఈ ఇప్పుడు అనుకున్న దాని కంటే ముందుగానే ఓటీటీ లోకి వస్తుందని తెలుస్తోంది.యానిమల్ ఓటీటీ రైట్స్ భారీ ధరకు అమ్ముడయ్యాయి. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సంస్థ భారీ రేటుకు దక్కించుకుంది. ఇక యానిమల్ సినిమా ను జనవరి 15న సంక్రాంతి సందర్భంగా ఓటీటీ లో స్ట్రీమింగ్ చేయనున్నారని సమాచారం.త్వరలోనే దీని పై అధికారిక ప్రకటన కూడా రానున్నట్లు తెలుస్తుంది.. యానిమల్ సినిమా లో బాబీ డియోల్ విలన్ గా నటించాడు. అలాగే అనిల్ కపూర్ కీలక పాత్రలో నటించి మెప్పించారు. ఈ సినిమాలో మరో హీరోయిన్ గా నటించిన తృప్తి డిమ్రి బాగా పాపులర్ అయింది.ఈ సినిమా ప్రపంచవ్యాప్తం గా భారీ కలెక్షన్స్ వసూల్ చేసింది. మరి ఓటీటీ లో ఎలాంటి రికార్డ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# దూసుకొస్తున్న 'తండేల్'..




సినిమాల పరంగా వరుస ఫ్లాపుల్లో ఉన్న అక్కినేని నాగ చైతన్య%ూా% రీసెంట్‌గా ధూత సిరీస్‌తో ఓటిటిలోకి ఎంట్రీ ఇచ్చి హిట్ కొట్టాడు. ఇదే జోష్‌ని కంటిన్యూ చేస్తూ%ూా% ఇప్పుడు తండేల్‌గా జెట్ స్పీడ్‌లో దూసుకొస్తున్నాడు.కార్తికేయ 2తో పాన్ ఇండియా హిట్ కొట్టిన చందూ మొండేటి%ూా% ఈసారి చైతన్యకు సాలిడ్ హిట్ ఇవ్వాలని భారీ ప్రాజెక్ట్ చేస్తున్నాడు. గతంలో చందు, చై కలిసి చేసిన ప్రేమమ్, సవ్యసాచి అనుకున్నంత రేంజ్‌లో ఆకట్టుకోలేకపోయాయి. అందుకే ఈసారి శ్రీకాకుళం నేపథ్యంలో సముద్రం బ్యాక్ డ్రాప్‌లో కొన్ని రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా 'తండేల్' సినిమా చేస్తున్నారు. చైతన్య కెరీర్లోనే హైయెస్ట్ బడ్జెట్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. దీంతో తండేల్ పై భారీ అంచనాలున్నాయి. ఇటీవలే షూటింగ్ మొదలు పెట్టిన ఈ సినిమా నుంచి%ూా% నాగ చైతన్య ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. రీసెంట్‌గా సముద్రం మధ్యలో తండేల్ షూటింగ్ అంటూ అప్డేట్ ఇచ్చారు. ఇదే స్పీడ్‌లో ఏ మాత్రం తగ్గకుండా ఇప్పుడు గ్లింప్స్‌కి సంబందించిన అప్డేట్ ఇచ్చారు%ూా% ఎసెన్స్ ఆఫ్ తండేల్‌ను జనవరి 5న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో తండేల్ కథ పై ఓ క్లారిటీ రానుంది. ఖచ్చితంగా ఈ సినిమాతో చైతన్య మాస్ ట్రీట్ ఇవ్వడం గ్యారెంటీ అని అక్కినేని అభిమానులు నమ్ముతున్నారు. ఈ మధ్య అక్కినేని హీరోలు రేసులో వెనకబడిపోయారు. అందుకే%ూా% సంక్రాంతికి రానున్న నాగార్జున 'నా సామిరంగ', చైతన్య 'తండేల్' పై భారీ ఆశలు పెట్టుకున్నారు.

# 2024లోనూ నాని పర్ఫెక్ట్ ప్లానింగ్

2024లోనూ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో నానిఎవరెలా ఉన్నా నా పని నేను చేసుకుంటా అనే హీరో నాని. హిట్టు ఫ్లాపులతో ఈయనకు పనిలేదు.. వరస లు చేసామా లేదా అనేది మాత్రమే చూస్తుంటారు న్యాచురల్ స్టార్. దానికితోడు 2023 మాంచి బూస్టప్ ఇవ్వడంతో 2024ను మరింత గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారీయన. మరింతకీ న్యూ ఇయర్‌లో నాని ప్లానింగ్ ఏంటి..? ఈ ఏడాది ఎన్ని లతో రాబోతున్నారు..? 2017 తర్వాత నానికి అంత బాగా కలిసొచ్చింది గతేడాదే. 2023 మొదట్లో దసరా.. చివర్లో హాయ్ నాన్నతో మాస్ క్లాస్ విజయాలు అందుకున్నారు నాని. ఎవరెలా ఉన్నా నా పని నేను చేసుకుంటా అనే హీరో నాని. హిట్టు ఫ్లాపులతో ఈయనకు పనిలేదు.. వరస లు చేసామా లేదా అనేది మాత్రమే చూస్తుంటారు న్యాచురల్ స్టార్. దానికితోడు 2023 మాంచి బూస్టప్ ఇవ్వడంతో 2024ను మరింత గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారీయన. 2017 తర్వాత నానికి అంత బాగా కలిసొచ్చింది గతేడాదే. 2023 మొదట్లో దసరా.. చివర్లో హాయ్ నాన్నతో మాస్ క్లాస్ విజయాలు అందుకున్నారు నాని. ఈ రెండు లు కలిపి దాదాపు 170 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసాయి. దసరాకు 65 కోట్ల షేర్ వస్తే.. హాయ్ నాన్న దాదాపు 40 కోట్ల వరకు వసూలు చేసింది. ఇదే దూకుడు 2024లోనూ కొనసాగించాలని చూస్తున్నారు నాని. నాని ప్రస్తుతం వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్న సరిపోదా శనివారం తో బిజీగా ఉన్నారు. ఈ చిత్ర షూటింగ్‌ను మార్చ్‌లోపు పూర్తి చేసి సమ్మర్ రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. అంటే సుందరానికి ఫ్లాప్ అయినా వివేక్‌పై నమ్మకంతో మరో ఛాన్స్ ఇచ్చారు నాని. సరిపోదా శనివారం పూర్తిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తుంది. ఇందులో గ్యాంగ్ లీడర్ ఫేమ్ ప్రియాంక మోహన్



హీరోయిన్‌గా నటిస్తున్నారు. సరిపోదా శనివారం పూర్తి కాగానే హిట్ 3ని లైన్‌లోకి తీసుకురానున్నారు నాని. దీనికి ఆయనే నిర్మాత. 2024లోనే హిట్ 3 ఉంటుందని దర్శకుడు శైలేష్ కొలను కూడా కన్ఫర్మ్ చేసారు. అన్నీ కుదిర్తే హిట్ 3తో పాటు మరో ను 2024లో విడుదల చేయాలనేది నాని ప్లాన్. 2017లో ఇలాగే 3 లతో వచ్చి హిట్స్ కొట్టారు న్యాచురల్ స్టార్. మరి మరోసారి ఇదే మ్యాజిక్ రిపీట్ చేస్తారా లేదా అనేది చూడాలిక.